## తాత్కాలిక సుఖాల కోసం బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు రవీందర్ మనూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు



**వుదయం, దిన పత్రిక, మనూరు**

మండల్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఉదాంతం సమాజాన్ని తీవ్ర కలకలం రేపింది అని తీవ్ర అగ్రవ్యక్తం చేశారు మనూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఇచ్చింది కానీ తన సుఖం కోసం ఇతరుల ప్రాణాలు తీసి హక్కు ఎవరికీ ఇవ్వలేదని ఇష్టం లేకపోతే చట్టా ప్రకారం విడాకులు తీసుకోవాలి.

కానీ అడ్డు తొలగించుకోవాలని హత్యలు చేయడం అత్యంత తీవ్రమైన నేరమని చట్టాలు అత్యంత కఠినంగా ఉంటాయని యువత ఇలాంటి సంఘటనలకు దూరంగా ఉండాలని జీవితాలు నాశనం చేసుకోవద్దని కుటుంబాలు జైలు పాలు కావద్దని యువతకు పిలుపునిచ్చారు

## వంటా వార్పు తో నిరసన తెల్పనున్న బీఆరెస్



**వుదయం కొండపాక**

రైతుల విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ నాయకత్వం లో గజ్వేల్ మార్కెట్ యార్డులో నేడు వంట వార్పు కార్యక్రమంతో నిరసన తెలపడానికి సిద్ధమయ్యారు. అష్ట కష్టాలు పడి ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తు రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ, రైతులకు అండగా నిలవడానికి గాను తలపెట్టిన ఈ కార్యక్రమానికి ఇదే పిలుపుగా భావించి నేడు ఉదయం 9 గంటలకు కొండపాక మండలంలోనిసర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున గజ్వేల్ మార్కెట్ యార్డుకు తరలివచ్చి రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన సభను విజయవంతం చేయాలని కోరారు కొండపాక బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**డీఎస్పీ బుర్రి శ్రీనివాస్**
**సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులపై నిఘా**
**ఖుర్బానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరగాలి**
**ఈద్గాలు, మసీదుల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు**

**నాగర్ కర్నూల్ మే 26 (వుదయం ప్రతినిధి)**



బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నాగర్ కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలపై పోలీసుల ప్రత్యేక దృష్టి పెట్టామని మీడియా సమావేశంలో తెలిపారు. పరస్పర సౌభ్రాతృత్వంతో పండుగ నిర్వహించుకోవాలని కోరారు. ఖుర్బానీ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించాలని, మున్సిపల్ అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోస్టులపై పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టొద్దని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మతసామరస్యాన్ని చాటిచెప్పేలా పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈద్గాలు, మసీదుల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ అశోక్ రెడ్డి, ఎస్ఐ గోవర్ధన్ పాల్గొన్నారు.

## మ్యూజియంలోని శిలా సంపదను ఆసక్తిగా పరిశీలించిన కలెక్టర్లు



**జయశంకర్ భూపాలపల్లి మే 26(వుదయం జిల్లా ప్రతినిధి)**

కాళేశ్వరంలో సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన శిలా సంపద మ్యూజియంను మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల కలెక్టర్లు బొర్కడే హేమంత్ సహదేవరావు, కుమార్ దీపక్, కోయ శ్రీ హర్ష, సత్య ప్రసాద్ సందర్శించారు. **మ్యూజియంలో భద్రపరచిన అద్భుతమైన శిలా సంపదను వారు ఆసక్తిగా పరిశీలించారు.**

ఈ సందర్భంగా పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి మ్యూజియంలో ఉన్న ప్రతి శిలా విగ్రహం యొక్క చారిత్రక ప్రాధాన్యత, శిల్పకళా విశిష్టతను వివరించారు. మ్యూజియం ద్వారా చారిత్రక, సాంస్కృతిక మరియు పర్యాటక విలువలను సమర్థవంతంగా ప్రజలకు పరిచయం చేస్తున్న తీరు ప్రశంసనీయమని కలెక్టర్లు పేర్కొన్నారు. **రాష్ట్ర ప్రభుత్వం ఈ శిలా సంపదను రక్షించేందుకు తీసుకున్న చర్యలు, మ్యూజియం** ఏర్పాటు చేసి భద్రపరచడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతకు ఇది విజ్ఞానాన్ని పెంపొందించే కేంద్రంగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.మ్యూజియం నిర్వహణలో నాణ్యత, శుభ్రత మరియు సందర్శకులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి మ్యూజియంలను మరింత అభివృద్ధి చేస్తే పర్యాటక రంగానికి మంచి ప్రోత్సాహం లభిస్తుందని సూచించారు.


**అనంతరం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను కలెక్టర్ల బృందం** సభ్యులు పరిశీలించారు. కాళేశ్వరం లో సరస్వతి అంత్య పుష్కరాలలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీ పుష్కర ఘాట్ కు చేరుకొని గోదావరి నది లో చేసిన ఏర్పాట్లు భక్తులు వేసవి నుండి ఉపశమనానికి ఏర్పాటు చేసిన స్ప్రింక్లర్స్ ద్వారా నీటి జల్లులు కురిసే విధానాన్ని పరిశీలించి ఘాట్ లో ఏర్పాటు చేసిన స్టోన్ క్లోడింగ్ పరిశీలించారు. అనంతరం దేవాలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. **దేవాలయ ఈఓ కలెక్టర్లకు శేషావస్త్రాలు అందించి వేదాశీర్వచనాలు అందించారు.**

అక్కడి నుంచి సరస్వతి ఘాట్ కు చేరుకొని సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్, నిజామాబాద్ అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, బుజంగ రావు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పేట హక్కులకై రక్షణ సేన పోరు కేక

**జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ మహాధర్నా**

**నారాయణపేట టౌన్ మే 26 (వుదయం ప్రతినిధి)**



జిల్లా హక్కుల సాధనకై తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) శంఖారావం పూరించింది. జిల్లా నుంచి వెనక్కి తరలించిన ప్రభుత్వ విద్యాసంస్థలను వెంటనే తిరిగి తీసుకురావాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఏఓ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ నాయకత్వంలో మున్సిపల్ పార్కు వద్ద భారీ ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పార్కు సమీపంలో తెలంగాణ రక్షణ సేన జెండాను ఆవిష్కరించారు. జిల్లా నుండి వెనక్కి పోయిన ప్రభుత్వ విద్యాసంస్థలను తక్షణమే నారాయణపేటకు రప్పించి తరగతులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే అందుబాటులోకి తేవాలని, నూతన ఎస్పీ కార్యాలయ నిర్మాణాన్ని యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా నిధులను తక్షణమే జమ చేయాలని, జిల్లాలో నత్తనడకన సాగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వికారాబాద్‌లో ఉన్న పంచాయతీరాజ్ ఎస్సి నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని, పాలమూరులో ఉన్న దేవాదాయ శాఖ కార్యాలయాన్ని తక్షణమే నారాయణపేట జిల్లా కేంద్రానికి తరలించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లాకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వ విద్యాసంస్థలను, కార్యాలయాలను వెనక్కి తీసుకువచ్చే వరకు మా పోరాటం ఆగదని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ధర్నా అనంతరం నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా కలెక్టరేట్ కు తరలివెళ్లారు. జిల్లా కలెక్టరేట్ పరిపాలనా అధికారి కి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్యలపై తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో తదుపరి కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.ఈ మహాధర్నాలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ రావు, కృష్ణ కిషోర్, కొడంగల్ పార్టీ ఇంచార్జి నీలి జనార్దన్, నారాయణపేట పట్టణ అధ్యక్షులు చంద్రు ముదిరాజ్, దామరగిద్ద పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, యువత అధ్యక్షులు మనోజ్ గౌడ్, కొత్తపల్లి అధ్యక్షులు శివ కుమార్, ఆశన్‌పల్లి నారాయణరెడ్డి, రమేష్, కాందేన్‌పల్లి ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, సాకలోనిపల్లి వెంకటేష్, నరేష్, భీమాషప్ప, నర్సింహ, చాకలి బసప్ప, లోకుర్తి మాణిక్యప్ప, వెంకటప్ప, కంసాన్‌పల్లి గోవిందు, మొగలమాడక నర్సిములు, పల్లెబండ గ్రామ నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహం – బతుకు అగం

**జిల్లా వ్యాప్తంగా 26 మండలాల్లో అవగాహన కార్యక్రమాలు**
**బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ల జైలు, లక్ష రూపాయల జరిమానా**
**1098 నంబర్‌కు సమాచారం అందించాలి: జిల్లా సంక్షేమ అధికారి శారద**

**సిద్దిపేట, మే 26 (వుదయం బ్యూరో)**



"బాల్య వివాహాలను నిర్మూలిద్దాం - బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం" అని జిల్లా సంక్షేమ అధికారి శారద పిలుపునిచ్చారు. 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా గల 26 మండలాల్లో తహసీల్దార్ల అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలంలో జరిగిన సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల బాలబాలికల విద్య, ఆరోగ్యం, మానసిక వికాసం దెబ్బతిని వారి భవిష్యత్తు తీవ్రంగా అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం జరిపించడం చట్టరీత్యా నేరమని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లలు చదువుకునే వయసులోనే పెళ్లిళ్లు చేసి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని, ఇలాంటి వాటిని అడ్డుకోవడానికి సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బాల్య వివాహాలు జరిపించినా, వాటిని ప్రోత్సహించినా, ఆ వివాహ వేడుకల్లో పాల్గొన్నా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మైనర్ బాలికను వివాహం చేసుకుంటే పోక్సో మరియు బాల్య వివాహాల నిరోధక చట్టం కింద జైలు శిక్ష తప్పదని పేర్కొన్నారు. బాల్య వివాహం చేసినా, చేసుకున్నా, దానికి సహకరించి ప్రోత్సహించినా రెండేళ్ల కఠిన జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తారు.రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలన కోసం ఎన్నో సంస్కరణలు, కార్యక్రమాలు చేపడుతోందని అధికారులు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్ 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయన్నారు. బాల్య వివాహం నేరం - చట్ట ప్రకారం శిక్షార్హం అనే నినాదాలతో గ్రామస్థులు, తల్లిదండ్రులు, విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించాలని క్షేత్ర స్థాయి అధికారులను జిల్లా సంక్షేమ అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, మున్సిపల్ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సామాజిక మార్పే లక్ష్యం: 'మన పోలీస్ – మన ఊరు'

**అహ్మదీపూర్‌లో 25 సీసీటీవీ కెమెరాలు, ఆడియో మైక్ సిస్టమ్‌ను ప్రారంభించిన సీపీ రష్మి పెరుమాల్,**
**గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి పోలీసుల నిరంతర కృషి**
**ఉచిత వైద్య శిబిరం ప్రారంభం.. వృద్ధులకు చేతికర్రల పంపిణీ**

**గజ్వేల్, మే 26 (వుదయం ప్రతినిధి)**




సిద్దిపేట జిల్లాలోని గ్రామాలను మరింత సురక్షితంగా, పటిష్టంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్, 'మన పోలీస్ - మన ఊరు' అనే వినూత్న సామాజిక పోలీసింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మంగళవారం సీపీ గారు గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కమిషనర్ గారికి మంగళహారతులు, డప్పు చప్పుళ్లతో ఘనస్వాగతం పలికారు. గ్రామ రక్షణే ధ్యేయంగా 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా అహ్మదీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ప్రధాన కూడళ్లను కవర్ చేస్తూ రూపొందించిన 25 సీసీటీవీ కెమెరాలను సీపీ రష్మి పెరుమాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసిన 14 మైకుల ఆడియో కనెక్టివిటీ సిస్టమ్‌ను ఆమె ప్రారంభించారు.అనంతరం స్థానిక స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సీపీ.. వృద్ధులకు నడవడానికి ఉపయోగపడే చేతి కర్రలను పంపిణీ చేశారు. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, క్రీడల వైపు మళ్లేలా ప్రోత్సహించేందుకు గాను గ్రామ యువతకు, పోలీస్ సిబ్బందికి మధ్య ఏర్పాటు చేసిన వాలీబాల్ మ్యాచ్‌కు సీపీ టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ప్రధాన వేదికపై ప్రజలకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేందుకు యాంటీ డ్రగ్స్, రోడ్డు భద్రతపై రూపొందించిన ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. అనంతరం ఒగ్గు కళాకారులు తమ అద్భుతమైన జానపద పాటలు, నృత్యాల ద్వారా మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలు, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించి, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను బలోపేతం చేయడానికే ఈ కార్యక్రమం. సీసీటీవీ కెమెరాలు గ్రామ రక్షణ కవచాలు. మొబైల్ ఫోన్‌ను ఎంత జాగ్రత్తగా చూసుకుంటామో, ఈ కెమెరాలను కూడా గ్రామస్థులు అంతే జాగ్రత్తగా కాపాడుకోవాలి అన్నారు.మహిళలు, తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలిఇటీవల బెజ్జంకి ప్రాంతంలో వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన గ్యాంగ్‌ను పోలీసులు విజయవంతంగా పట్టుకున్నారని సీపీ తెలిపారు. వేసవి కాలం కావడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున, మహిళలు రాత్రి వేళల్లో మెడలో బంగారు ఆభరణాలు ధరించి ఇంటి బయట నిద్రించవద్దని సూచించారు. గ్రామంలో కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే డైల్ 100 కు ఫోన్ చేయాలన్నారు. అలాగే వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు, కుంటలకు ఈతకు వెళ్లేటప్పుడు ఖచ్చితంగా పెద్దలు తోడుగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ ఏసీపీ నర్సింలు, గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు అహ్మదీపూర్ గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేస్తాం

**రైతులకు నీరు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం,**
**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.**

**నాగర్ కర్నూల్ మే 26 (వుదయం ప్రతినిధి)**



పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, భీమా, నెట్టెంపాడు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో త్రాగు, సాగునీటి లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నర్లాపూర్ వద్ద కొనసాగుతున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్యాకేజీ-3 పనులు, వనపర్తి జిల్లా పరిధిలోని ఏదుల రిజర్వాయర్ పంప్ హౌస్ నిర్మాణ పనులు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని వట్టెం శ్రీ వెంకటేశ్వర రిజర్వాయర్ మరియు పంప్ హౌస్ పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ పర్యటనలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ కూచుకళ్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రాజెక్టు ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అనంతరం సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులు, భూ సేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు, విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి, పంప్ హౌస్‌ల నిర్మాణ పురోగతి తదితర అంశాలను అధికారులు మంత్రికి వివరించారు.అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ.....,నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లాల్లో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టులలో ఒకటని తెలిపారు.మహాత్మా గాంధీ కల్వకుర్తి,నెట్టెంపాడు, బీమా, జూరాల ప్రాజెక్టుల స్థాయిలను విస్తరింపజేసి నాగర్ కర్నూల్ గద్వాల వనపర్తి అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గాల రైతులకు నీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేయాలని సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రాజెక్టుల సందర్శన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో పాలమూరు రంగారెడ్డి పూర్తి చేస్తామని 80 వేల కోట్లు వెచ్చించి పూర్తి చేసి నీరందిస్తామని మాటలకు పరిమితమైనదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ప్రాజెక్టుల నిర్మాణాల స్థితిగతులపై త్వరలోనే సందర్శనకు రానున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం సారధ్యంలోనే ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రాజెక్టుల వద్ద పనులను పరిశీలించి అవసరమైన సలహాలను భూ సేకరణకు అడ్డంకుల్లేకుండా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అందుకు అవసరమైన ప్రణాళికలతో సిద్ధం చేసి పనుల పూర్తి చేసేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రాజెక్టులు పూర్తయితే దశాబ్దాలుగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న పాలమూరు ప్రాంత రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరాలు కూడా తీర్చబడతాయని తెలిపారు.ప్రాజెక్టు పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేసిన మంత్రి, నిర్ణీత గడువుల్లో పనులను పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మెగా రెడ్డి పాల్గొన్నారు

# టిసిపిడిఏ నూతన అధ్యక్షుడిగా బుస్స రాజు, సెక్రటరీగా జక్క రవీందర్

**నర్సంపేట వుదయం ప్రతినిధి**

టిసిపిడిఏ (తెలంగాణ వినియోగదారుల సరుకు సరఫరా సంస్థ) నర్సంపేట ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగడం ఆనవాయితీగా వస్తుంది, గతంలో ఉన్నటువంటి కార్యవర్గం సమయం రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో దానిలో భాగంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు జరిగిన ఎన్నికల్లో బుస్స రాజు ని అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జక్క రవీందర్(కావేరి ఎంటర్ప్రైజెస్) మరియు కోశాధికా జక్క రవీందర్ మాట్లాడుతూ రిటైలర్లకు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సప్లై విధానంలో పూర్తిగా సహకరిస్తామని అసోసియేషన్ సమస్యలను పరిష్కరించే విధంగా సంస్థకు తోడ్పడుదామని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఎన్నికల్లో నన్ను ఏకగ్రీవంగా సెక్రెటరీగా ఎన్నుకోవడం ఈ బాధ్యతను 100% నమ్మకంతో అసోసియేషన్ సభ్యులకు న్యాయం చేస్తానని సెక్రటరీ జక్క రవీందర్ హామీ ఇచ్చినారు.

# రోడ్డుకే ఖబ్జా..?

**సోమనాద్రి కళాశాల ఎదుట అడ్డంగా నిర్మాణం**
**అధికారుల మౌనంపై ప్రజల్లో ఆగ్రహం**

**గద్వాల మే 26 (వుదయం బ్యూరో)**





జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని సోమనాద్రి కళాశాల ఎదుట రహదారిపై అడ్డంగా నిర్మాణం చేపట్టడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తు న్నారు. ఒకప్పుడు ప్రజలు సులభంగా రాకపోకలు సాగించిన రహదారి ప్రస్తుతం ఆక్రమణలతో కుచించుకుపోయిందని ఆరోపిస్తున్నారు. రోడ్డుకు వదిలి పెట్టాల్సిన స్థలంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టారని చెబుతున్నారు. స్థానికుల వివరాల ప్రకారం రహదారి వెడల్పు గతంతో పోలిస్తే గణనీ యంగా తగ్గిపోయింది దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా రని వాపోతున్నారు. ప్రజా రహదారిని ఎవరి అనుమతితో ఆక్రమించారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణం అధికార పార్టీకి చెందిన నాయకుడిదనే ప్రచారం జరుగుతుండటంతో వ్యవహారం మరింత చర్చనీయాంశమైంది. సాధారణ ప్రజలు చిన్నపాటి నిర్మాణం చేపట్టినా అధికారులు వెంటనే స్పందిస్తారు..మరి ఇంత పెద్ద నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.రహదారి ఆక్రమణలు ప్రజల హక్కులకు భంగం కలిగించే చర్యలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ భూములు, రహదారి స్థలాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకోవడం సరికాదని అంటున్నారు. రాజకీయ అండదండలతో కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూర్తి స్థాయి సర్వే నిర్వహించి అసలు రహదారి పరిమాణం ఎంత.. ప్రస్తుతం ఎంత మేర మిగిలింది.. ఆక్రమణ జరిగిందా లేదా అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతు న్నారు. ఆక్రమణలు నిర్ధారణ అయితే వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ పై అక్రమ కేసులు అరెస్ట్ ప్రయత్నాలు వెంటనే నిలిపివేయాలి

**మేధావుల గొంతు నొక్కే ప్రయత్నాలను కేవీపీస్ తీవ్రంగా ఖండిస్తుంది.**
**అరెస్ట్ చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య శక్తులు ఉద్యమిస్తాయి.**
**కేవీపీస్ జిల్లాప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**

**యాలాల: మే 26 (వుదయం ప్రతినిధి )**




:ప్రముఖ రాజకీయ విశ్లేషకులు,జర్నలిస్టు,మాజీ ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్ పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి అని కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఉప్పల్ మల్కయ్య పేర్కొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించినందుకు మేధావులను లక్ష్యంగా చేసుకోవడం అత్యంత ప్రమాదకర ధోరణి అని అన్నారుప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టులు,మేధావులు సమాజంలో జరుగుతున్న పరిణామాలను విశ్లేషించి ప్రజల ముందుకు తీసుకు రావడం వారి రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు.ప్రభుత్వాల పనితీరుపై విమర్శలు చేయడం నేరం కాదని, భిన్నాభిప్రాయాలను అణచివేయడానికి పోలీసు వ్యవస్థను ఉపయోగించడం ఫాసిస్టు ధోరణికి నిదర్శనం అని మండిపడ్డారు ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రతి గొంతును బెదిరింపులు, తప్పుడు కేసులు,అరెస్టులతో మౌనం చేయాలని చూడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.ప్రజా సమస్యలపై మాట్లాడే మేధావులను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని,కానీ విమర్శలను సహించలేక కక్షసాధింపు చర్యలకు దిగడం అత్యంత దుర్మార్గమని విమర్శించారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఆంధ్రప్రదేశ్ పోలీసులు తెలంగాణలో అక్రమ చర్యలకు పాల్పడకుండా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి ప్రొఫెసర్ నాగేశ్వర్‌కు భద్రత కల్పించాలని కోరారు.ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని చూసే నిరంకుశ పాలకుల ప్రయత్నాలను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని హెచ్చరించారు.ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసే ప్రయత్నం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా కేవీపీస్ ప్రజాస్వామ్య శక్తులు, మేధావులు,ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాయని స్పష్టం చేశారు.

## "మున్సిపల్ కమిషనర్" లేని "పరకాల మున్సిపాలిటీ"




**– పరకాలలో పడకేసిన పాలన.. ఎక్కడి గొంగళి అక్కడే.**
**పట్టణంపై పర్యవేక్షణ కరువైన ఎమ్మెల్యే.. ప్రజల్లో పెరుగుతున్న అసహనం.**
**ట్యాంక్ బండ్, సుందరీకరణ అన్నీ కాగితాలకే పరిమితమా?**

**పరకాల, మే 26: (వుదయం ప్రతినిధి):**

చారిత్రాత్మక పరకాల పట్టణం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. అడిగే నాథుడు లేక, సమస్యలు తీర్చే అధికారి కానరాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు పాలనాధికారుల నిర్లక్ష్యం, మరోవైపు ప్రజాప్రతినిధుల పర్యవేక్షణా లోపంతో పరకాల మున్సిపాలిటీ అస్తవ్యస్తంగా మారింది.

కమిషనర్ లేని కార్యాలయం.. దిక్కు లేని ప్రజలు!మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి రాక దాదాపు పది రోజులు దాటుతుండటంతో స్థానికంగా పాలన పూర్తిగా స్తంభించిపోయింది. వినతులు పట్టుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సామాన్య ప్రజలకు 'సార్ లేరు' అనే సమాధానమే ఎదురవుతోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న అధికారి ఇన్ని రోజులు అందుబాటులో లేకపోతే స్థానిక సమస్యలను ఎవరు పట్టించుకుంటారని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం అంగడిలో 'థైబజార్' దందా!కార్యాలయంలో అధికారులు అంగడిలో మున్సిపల్ అధికారులు పశువుల అమ్మకాలకు సంబంధించిన థై బంది (థైబజార్) చిట్టీల వసూళ్లలో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్యే కు పట్టని 'పరకాల'.. హామీలు నీటి మూటలేనా?స్థానిక ఎమ్మెల్యే పరకాల పట్టణ పర్యవేక్షణపై అస్సలు ధ్యాస లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడి చెత్త అక్కడే!మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీల పరిస్థితి అయితే మరీ ఘోరంగా తయారైంది. పారిశుధ్య పనులన్న మాటే వినిపించడం లేదు. డ్రైనేజీలు పూడిక తీయక పొంగిపొర్లుతున్నాయి. సీసీ రోడ్ల నిర్మాణం ఊసే లేదు. 'స్వచ్ఛ భారత్', 'స్వచ్ఛ పరకాల' అనే నినాదాలు కేవలం బోర్డులకే పరిమితమయ్యాయి. వీధుల్లో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు పేరుకుపోయి, దుర్వాసన వెదజల్లుతూ దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. వర్షాకాలం ముంచుకొస్తున్న తరుణంలో కాలనీలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా స్పందించేనా..?అధికారులు ఇంటి పన్నులు నల్ల పన్నులు వసూళ్లపై ఉన్న శ్రద్ధ పారిశుధ్యంపై పెట్టాలని, ఎమ్మెల్యే ఇప్పటికైనా పరకాల పట్టణంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజల అసహనం ప్రజా ఉద్యమంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి మే 26.**




మహిళా వారోత్సవాలలో భాగంగా బాల్య వివాహ రహిత తెలంగాణ కార్యక్రమం పర్వతగిరి ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామ స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. పర్వతగిరి మండలంతో పాటు మొత్తం వరంగల్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీల సభ్యులు సమన్వయంతో పనిచేసి బాల్య వివాహాలను అరికట్టేందుకు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఉమా, పర్వతగిరి ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎమ్మార్వో వెంకటస్వామి, సీడీపీఓ దెబోరా, షేర్ ఎన్‌జీఓ కోఆర్డినేటర్ శిరీష, వైద్యాధికారి డా. ఉదయ్ కుమార్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ, ధాన్యం సేకరణపై సీపీ సన్‌ప్రీత్ సింగ్ సమీక్ష




**హనుమకొండ క్రైం, మే 26 (వుదయం ప్రతినిధి) :**

బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేందుకు వీలుగా ప్రార్థనా స్థలాల వద్ద పటిష్ట బందోబస్తుతో పాటు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కమిషనరేట్ కార్యాలయం నుండి డిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. ఆ వివరాలు.. బక్రీద్ పండుగకు కట్టుదిట్టమైన చర్యలు:చెక్ పోస్టుల ఏర్పాటు: గోవుల పరిరక్షణకై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటివరకు 11 కేసులు నమోదయ్యాయి.పీస్ కమిటీ సమావేశాలు: స్టేషన్ అధికారులు వెంటనే పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలి. గ్రామీణ సంతల్లో మృగజీవాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.సోషల్ మీడియాపై నిఘాతో పాటు, పాత నేరస్తులను బైండోవర్ చేయడంతో పాటు, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వ్యర్థాల తొలగింపు, వధశాలల వద్ద అపరిశుభ్రత లేకుండా, స్థానిక మున్సిపల్ అధికారుల సమన్వయంతో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి.రైతులు నష్టపోకుండా ధాన్యం సేకరణ : ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీపీ పేర్కొన్నారు. కేంద్రాల్లో ఇప్పటివరకు జరిగిన ధాన్యం సేకరణ, రవాణా, చెల్లింపులు, గోదాముల నిల్వ సామర్థ్యంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. "ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, రవాణాకు అవసరమైన లారీలను సకాలంలో ఏర్పాటు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, దార కవిత, ఏసీపీలు జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, డేవిడ్‌రాజు, ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవేకు అనుకొని ఉన్న రహదారులకు మరమ్మతులు

## గ్రామ సర్పంచ్ దాసరి రమేష్



**ఖానాపురం, మే 26 (వుదయం ప్రతినిధి):**

మండల కేంద్రంలోనీ ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి నుండి పలు వీధులకు వెళ్లే సిసి రోడ్లు ధ్వంసం అవడంతో వాహనదారులకు ప్రజలకు ఇబ్బందిగా ఉండడాన్ని గమనించి గ్రామపంచాయతీ నిధుల ద్వారా ధ్వంసం అయిన సీసీ రోడ్లన్నీటికి మరమ్మతులు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని డ్యామేజ్ అయి ఉన్న రోడ్ల మరమ్మత్తు లను ఉప సర్పంచ్ ఉప్పు రాజు, పాలకవర్గం నాయకులతో కలిసి సర్పంచ్ కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి నిర్మాణం చేయడంతో గ్రామంలోని వీధులకు వెళ్లే పలు సిసి రోడ్లు ధ్వంసం అవ్వడంతో వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నట్లు గ్రామస్తులు సర్పంచ్ పాలకవర్గం దృష్టికి తీసుకురాగా పాలకవర్గంతో సర్పంచ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని ధ్వంసమైన సీసీ రోడ్లన్నీటిని జిపి నిధుల ద్వారా మరమ్మతులు చేయాలని లక్ష్యంతో మంగళవారం పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అభయ ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణదాత కొణతం శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు అజహర్, మల్లికార్జున్, మాజీ సర్పంచ్ పరుచూరి సుబ్బారావు, అభయ ఆంజనేయస్వామి కమిటీ బాధ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు గులాంబాబా, బోడ దేవా, నూర్ మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ కమిషనర్ కాళేశ్వరంలో ప్రత్యేక పూజలు



**భూపాలపల్లి మే 26(వుదయం విలేకరి)**

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా మంగళవారం పవిత్ర త్రివేణి సంగమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు కమిషనర్ కు పూర్ణ కుంభ స్వాగతం పలికి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి అభిషేకం మరియు పార్వతి దేవి ఆలయంలో అర్చనల అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.పుష్కరాల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా స్వామి దర్శనం సత్వరం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్న దృష్ట్యా పరిశుభ్రత, భద్రత, తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎడిసి ఎం కృష్ణవేణి, ఆర్ జేసీ రామకృష్ణారావు, డిప్యూటీ కమిషనర్ ఆర్ సునీత, ఆలయ ఈవో ఎస్ మహేష్, దేవస్థానం డైరెక్టర్లు మంచినీళ్లు దుర్గయ్య,దొడ్ల అశోక్, గంధసిరి సత్యనారాయణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధం



**భూపాలపల్లి మే 26(వుదయం విలేకరి)**

రాబోయే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతోందని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు.మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన భూపాలపల్లి, ములుగు, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి కలెక్టర్లతో కలిసి మెగా విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి ఆది, అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలను పీపీటీ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్ల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి, గోదావరి పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందుకోసం గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు.పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా, వీఐపీ, వివిఐపిలు పర్యటనలకు ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లాల వారీగా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన సరస్వతి ఆది పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్ల నిర్మాణం, సరస్వతి విగ్రహం ఏర్పాటు, భక్తుల సౌకర్యార్థం టెంట్ సిటీ, వ్యాపార స్టాళ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్ స్థలాల నుంచి సరస్వతి ఘాట్ వరకు ఉచిత షటిల్ బస్సులను నడిపినట్లు చెప్పారు.గత ఆది పుష్కరాల రెండో రోజు భక్తులు పెద్ద ఎత్తున వచ్చిన వచ్చిన సందర్భంగా రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన నేపథ్యంలో, ఈసారి సరస్వతి అంత్య పుష్కరాల్లో వన్‌వే ట్రాఫిక్ విధానం అమలు చేయడంతో పాటు అదనపు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల గత ఆది పుష్కరాలను విజయవంతంగా నిర్వహించగలిగామని, అదే విధంగా సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను కూడా సమర్థవంతంగా పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేయగలిగామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ములుగు, మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల కలెక్టర్లు బొర్కడే హేమంత్ సహదేవరావు, కుమార్ దీపక్, కుమార్ దీపక్, సత్య ప్రసాద్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు బుజంగరావు, వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం ఆర్డిఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహంతో బతుకు ఆగం

**అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్**

**మహాదేవపూర్ మే 26 (వుదయం ప్రతినిధి)**



బాల్య వివాహాలతో బతుకులు ఆగమవుతాయని భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మహాదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ వారి ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి పర్యవేక్షణలో బాల్య వివాహం బతుకు ఆగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, మహాదేవపూర్ సీడీపీఓ రాధిక రెడ్డి, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ నరేష్‌కుమార్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని, బాల్యవివాహ నిరోధక చట్టం2006 ప్రకారం బాల్యవివాహాలు నిర్వహించిన వారిపై రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారి భవిష్యత్తును పెళ్లిళ్లతో అడ్డుకోవద్దని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసినట్లయితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ లేదా 100 నంబర్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.అదేక్రమంలో సీడీపీఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న కిషోర్ బాలికల చిక్కిపట్టీలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, గుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు.

బాల్యవివాహాల వల్ల బాలికల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ప్రసవ సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. బాలికల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతూ భయం, ఒత్తిడి, నిరాశ వంటి సమస్యలు కలుగుతాయని పేర్కొన్నారు. చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు రావడం వల్ల బాల్యం కోల్పోతారని, గృహహింస మరియు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు పెరుగుతాయని అన్నారు. బాల్యవివాహాల కారణంగా పేదరికం తరతరాలకు కొనసాగుతుందని, చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల పిల్లలు తమ హక్కులను కోల్పోతారని తెలిపారు. సమాజ అభివృద్ధికి కూడా ఇది ఆటంకంగా మారుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తమాషా రెడ్డి, భరోసా ఎస్సై స్వప్నకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్పందన, రమాదేవి, కాలేశ్వరం ఉపసర్పంచ్ సుధీర్, చైల్డ్ హెల్ప్ లైన్ సాయిరాం, అంగన్వాడీ టీచర్లు జ్యోతి, ఏ. జ్యోతి,తోపాటు ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ నర్సయ్య**

**రాయపర్తి మే 26 (వుదయం ప్రతినిధి):**



పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు నేరకార్యకర్తలపాలకు దూరంగా ఉండాలని మంగళవారం అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ అంబాటి నర్సయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, మళ్లీ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి స్పష్టం చేశారు.స్టేషన్‌కు పిలిపించిన రౌడీషీటర్లతో సీఐ/ఎస్సై ప్రత్యక్షంగా మాట్లాడి వారి ప్రవర్తనపై ఆరా తీశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, అక్రమ వసూళ్లు, గొడవలు, బెదిరింపులు వంటి కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు."పాత పద్ధతులు మానుకుని సక్రమ జీవనం సాగించాలి..

లేదంటే పీడీ యాక్ట్ సహా కఠిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటాం" అని పోలీసులు హెచ్చరించారు.అదేవిధంగా ప్రతి రౌడీ షీటర్ కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, అనుమానాస్పదంగా తిరిగినా వెంటనే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐ కొమ్మర్తి శ్రీనివాస్ ,ఎస్ఐలు సాయిబాబా ,రామారావు, ముత్యం రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ బండి సుధాకర్, కానిస్టేబుల్స్ తుళ్ల సంపత్ సుమన్ అనిల్ కుమార్ ప్రవీణ్ సునీత నవ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, టీవీ5 కెమెరామెన్

# బోడిగె శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**హనుమకొండ టౌన్, మే 26(వుదయం ప్రతినిధి) :**

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, టీవీ5 న్యూస్ ఉమ్మడి వరంగల్ జిల్లాస్టాఫ్వీడియో జర్నలిస్ట్, వరంగల్ జిల్లా మీడియా అక్రిడేటియేషన్ కమిటీ మెంబర్ బోడిగె శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని మంగళవారం జిల్లాలోని పలువురు రాజకీయ ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు, మీడియా మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేస్తూ, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి, వృత్తిధర్మానికి కట్టుబడి పనిచేసే వ్యక్తిగా బోడిగె శ్రీనివాస్‌కు మంచి గుర్తింపు ఉంది. కేవలం వృత్తిపరంగానే కాకుండా, తోటి జర్నలిస్టుల సంక్షేమం కోసం, ప్రెస్ క్లబ్ బలోపేతం కోసం ఉపాధ్యక్షుడి హోదాతో పాటు వరంగల్ జిల్లా మీడియా అక్రిడేటియేషన్ కమిటీ మెంబర్ ఆయన అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని పలువురు కొనియాడారు.ఆయన నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే సేవాభావం, నిబద్ధత కలవారని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, భగవంతుడు ఆయనకు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించే శక్తిని ప్రసాదించాలని ఈ సందర్భంగా జర్నలిస్టు లోకం ఆకాంక్షించింది.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి మే 26 (వుదయం విలేకరి)**

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ని ఐ.డీ.ఓ.సీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోనిర్వహించిన స్నేహ బాలల హక్కుల సదస్సు మరియు మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

చిన్నారుల్లో నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ పిడి, డి.డబ్ల్యూ.ఓ మల్లీశ్వరి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# టిసిపిడిఏ నూతన అధ్యక్షుడిగా బుస రాజు, సెక్రటరీగా జక్కుల రవీందర్



**నర్సంపేట వుదయం ప్రతినిధి మే 26.**

(తెలంగాణ వినియోగదారుల సరుకు సరఫరా సంస్థ నర్సంపేట ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరగడం ఆనవాయితీగా వస్తుంది, గతంలో ఉన్నటువంటి కార్యవర్గం సమయం రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో దానిలో భాగంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సోమవారం రోజు జరిగిన ఎన్నికల్లో బుస్సా రాజు ని అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జక్క రవీందర్( కావేరి ఎంటర్ప్రైజెస్) మరియు కోశాధికారిగా తోట రామ్మోహన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోశాధికారి జక్క రవీందర్ మాట్లాడుతూ రిటైలర్లకు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాసప్లై విధానంలో పూర్తిగా సహకరిస్తామని అసోసియేషన్ సమస్యలను పరిష్కరించే విధంగా సంస్థకు తోడ్పడుదామని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఎన్నికల్లో నన్ను ఏకగ్రీవంగా సెక్రెటరీగా ఎన్నుకోవడం ఈ బాధ్యతను 100% నమ్మకంతో అసోసియేషన్ సభ్యులకు న్యాయం చేస్తానని సెక్రటరీ జక్క రవీందర్ హామీ ఇచ్చినారు.

# పంట పొలాలను కాల్చవద్దు




**జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**మహాదేవపూర్ మే 26 (వుదయం ప్రతినిధి)**

పంట అవశేషాలను, పొలాలను కాల్చడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్ తెలిపారు మహాదేవపూర్ మండల పరిధిలోని కాళేశ్వరంలో జరిగిన పొలాల అగ్ని ప్రమాద ఘటనలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాలేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే చర్యలు చేపట్టారు. పోలీసులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా, ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. పొలాలను కాల్చడం వల్ల పర్యావరణానికి నష్టం కలగడమే కాకుండా సమీపంలోని పంటలు, విద్యుత్ స్తంభాలు, చెట్లు మరియు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు.రైతులు అప్రమత్తంగా ఉండి పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను వినియోగించాలని సూచించారు. ఎవరైనా అగ్ని ప్రమాదాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా ఫైర్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.

# పి ఎం సూర్య ఘర్ యోజన అవగాహన సదస్సు.



**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి మే 26.**

నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో మున్సిపల్ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అధ్యక్షతన టి జి ఆర్ ఇ డి సి ఓ ఆధ్వర్యంలో పి యం సూర్య ఘర్ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు రూ.78 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. పి యం కుసుమ్ పథకం ద్వారా రైతులు సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి స్థిరమైన ఆదాయం పొందవచ్చన్నారు. చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ సోలార్ వినియోగంతో విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందుతుందని చెప్పారు. వైస్ ఛైర్మన్ గంధం నరేందర్ గుప్తా మాట్లాడుతూ సౌర విద్యుత్ వినియోగం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. మున్సిపల్ కమిషనర్ భాస్కర్ ప్రజలు సోలార్ వినియోగాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు తల్లి, బిడ్డల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని చైర్పర్సన్ పేర్కొన్నారు.

# దుర్గమ్మ అమ్మవారిపై భక్తి చాటిన శ్రీనివాస్ రెడ్డి

## ఆలయానికి విరాళం అందజేత



**రాయపర్తి మే 26 (వుదయం ప్రతినిధి):**

గ్రామ దేవత దుర్గమ్మ అమ్మవారిపై తన భక్తిని చాటుతూ శ్రీనివాస్ రెడ్డి ఆలయ అభివృద్ధికి ఉదారంగా విరాళం అందజేశారు.స్థానిక దుర్గమ్మ గుడిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఆలయ కమిటీకి 10 వేలు నగదు విరాళాన్ని అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "దేవాలయాల అభివృద్ధి ప్రతి భక్తుడి బాధ్యత. గ్రామ ప్రజలు ఆధ్యాత్మికంగా, సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను" అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయన సేవాభావాన్ని అభినందిస్తూ ప్రత్యేకంగా సన్మానించారు.దుర్గమ్మ ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు కూడా శ్రీనివాస్ రెడ్డి చేసిన విరాళాన్ని ప్రశంసిస్తూ, భక్తి భావంతో ముందుకు రావడం ఆదర్శనీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు లేతాకుల రంగా రెడ్డి, గజవెల్లి ప్రసాద్, కృష్ణమూర్తి అయ్యగారు , అజ్మీర నాగేందర్ కిషన్ హరి సింగ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు అండగా జేతురాం తండా సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ్ నాయక్



**రాయపర్తి మే 26 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని జేతురాం తండా గ్రామంలో తీవ్ర ఎండల నేపథ్యంలో ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న కూలీలకు గ్రామ సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ్ నాయక్ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ పాకెట్లు మంగళవారం పంపిణీ చేశారు.ఎండల కారణంగా కూలీలు అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీల ఆరోగ్యం తమకు ముఖ్యమని, వేసవి కాలంలో శరీరంలో నీరసం రాకుండా ఓఆర్ఎస్ ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పెద్దలు, కూలీలు పాల్గొన్నారు

## అర్హులైన వికలాంగులు వితంతువులు

# పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**విహెచ్ పీఎస్ మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య**

**మహాదేవపూర్ మే 26 (వుదయం ప్రతినిధి)**



మహాదేవపూర్ మండలంలోని అర్హులైన వికలాంగులు వితంతువులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని విహెచ్ పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2 వతేదిన చేయూత' (ఆసరా) పథకం కింద కొత్తగా 2 లక్షల పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించిందని వృద్ధులు, వికలాంగులు (దివ్యాంగులు), వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు దివ్యాంగులకు చేయూత పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు అర్హులైన వారు ఎలాంటి ఆలస్యం చేయకుండా ప్రభుత్వం ప్రకటించిన తేదీలోపు సరైన పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు

# కౌన్సిల్ సాధారణ సమావేశం...



కోరుట్ల మే 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు ఆమోదం తెలిపారు సమావేశంలో పట్టణంలోని అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా నీటి ఎద్దడి గురించి గౌరవ వార్డు సభ్యులందరూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని వార్డులలో మురికి కాలువలు శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత వైస్ చైర్మన్ కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు డి వై ఈ ఈ మేనేజర్ జే ఏ ఓ ఆర్ ఓ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం...

## పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి



కోరుట్ల మే 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో సోమవారం పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు ఇట్టి జాతర మహోత్సవంలో పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోల్కొండ రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి మాజీ ఎంపిటీసీ సభ్యులు ఏలేటి జలపతి రెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ నాయకులు నేమూరి భూమయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ చీరల పంపిణీ...

## ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల మే 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ స్వశక్తి మహిళా సంఘ భవనంలో మున్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత కమిషనర్ శ్రీనివాసరావు ల సమక్షంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ లతో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు అందులో భాగంగానే మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఇట్టి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పలువురు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి...

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి...
## బీజేపీ పై కేటీఆర్ హరీష్ రావు జీవన్ రెడ్డి లు ఎందుకు మాట్లాడం లేదు...?
## వరి మొక్కజొన్న కొనుగోలుపై కేంద్రం ఎందుకు స్పందించడం లేదు...?
## జగిత్యాల జిల్లా కేంద్రంలో పెట్రోల్ డీజిల్ ధర పెంపుపై నిరసన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి..



జగిత్యాల మే 25 (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం మొండిరి వైఖరి విడనాడాలని కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనె తగ్గించాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి తహసీల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఈసందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు సామాన్యుడి పాలిట శాపంగా మారాయన్నారు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప పేద ప్రజల సంక్షేమం ఏనాడు పట్టించుకోవడం.లేదని మంత్రి ఆరోపించారు ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి వెూడి పెట్రోల్ డీజిల్ ధరల విషయం మాట్లాడలేదన్నారు ఇటీవల జరిగిన తమిళనాడు కేరళ పచ్చిమ బెంగాల్ ఎన్నికల పూర్తి అయిన తరువాత పెట్రోల్ డీజిల్ ధరలు పెంచారని మంత్రి ఆరోపించారు కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం దేశ ప్రజలు ఎవ్వరు విలాసవంతాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిందని దీని అర్ధం మన దేశ ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని భావించవచ్చని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు రూపాయి విలువ రోజు రోజుకు పడిపోతున్న మోడి మాత్రం నిద్ర లేవడం లేదని మంత్రి ఆరోపించారు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ నరేంద్ర మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడం లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హరీష్ రావు జీవన్ రెడ్డి లు ఎందుకు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడం లేదని మంత్రి ప్రశ్నించారు పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు బండి భగీరథ్ అంశంపై ఎందుకు బీఆర్ఎస్ నాయకులు నోరు మెదపడం లేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు కేంద్ర ప్రభుత్వానికి పెట్రోల్ డీజిల్ ధరల పెంపు మీద ఉన్న దృష్టి వరి ధాన్యం కొనుగోలు మొక్కజొన్న కొనుగోలుపై లేదని మంత్రి అడ్లూరి ఆరోపించారు రైతుల వద్ద నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పంటల వడ్లు కొనుగోలు చేస్తే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎఫ్ సీ ఐ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నుంచి బియ్యం సేకరించడం లేదని మంత్రి అడ్లూరి అన్నారు జగిత్యాల జిల్లాలో ఇప్పటి వరకు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మిగిలిన లక్ష 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు తగ్గించాలని రాష్ట్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన మొక్కజొన్న తో పాటు ఎఫ్ సీ ఐ ద్వార బియ్యం సేకరించాలని మంత్రి డిమాండ్ చేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ డాలర్ తో రూపాయి మారకం విలువ తగ్గిందని భారత రూపాయి పతనం కావడానికి మోదీ ప్రధాన కారణం అన్నారు కేంద్ర ప్రభుత్వం మత రాజకీయాలు తో పబ్బం గడపవద్దని కేంద్ర ప్రభుత్వం అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కేంద్రం ఎఫ్ సి ఐ మొక్కజొన్న కొనడం లేదన్నారు జిల్లాలో ఇప్పటి వరకు 86 కోట్ల మొక్కజొన్న కొనుగోలు చేశామని గత 3 పంటల నుండి దొడ్డు వడ్లు ఎఫ్ సి ఐ ద్వారా కేంద్రం తీసుకోలేదని వరి కి 2389 మద్దతు ధర ప్రకటించిన కేంద్రం ఎఫ్సీఐ కొనుగోలు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై ద్వారా కొనడం వల్ల నష్టాల్లో కూరుకుపోయిందన్నారు డీజిల్ పెట్రోల్ పెంపుతో రాష్ట్రంపై పన్నుల భారం కేంద్రం ప్రభుత్వం మోపుతోందన్నారు కేసీఆర్ ను దశాబ్ద కాలం అన్ని రకాలుగా విమర్శించిన సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి ఇప్పుడు కేసీఆర్ దేవుడు అంటున్నారని ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు వెజ్ నాన్ వెజ్ మార్కెట్ విషయంలో అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అవగాహన లేక మాట్లాడుతున్నారు కావాలని రైతులను రెచ్చగొడుతున్నారు కనీసం కేంద్రం పై ఒక్క విమర్శ కూడా చేయటం లేదన్నారు ధాన్యం అవసరాల కోసం నూతన గోదాం లను ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు గతంలో ఎన్నడు లేని విధంగా గతం కన్నా అధికంగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు అనంతరం తెలంగాణ రాష్ట్ర వెలుమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు వారి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు విషయంలో కూడా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుంచి పెద్ద ఎత్తున వరి ధాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రం ఆధీనంలోని ఎఫ్సీఐ మాత్రం బియ్యం సేకరణలో ముందుకు రావడం లేదన్నారు జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 3 లక్షల మెట్ల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరలోనే కొనుగోలు చేస్తామన్నారు అనంతరం జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి వల్ల పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కురుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్ వివిధ గ్రామాల సర్పంచులు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు జగిత్యాల జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

